ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 11.09.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉద్యోగ సంఘాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని శాసనమండలిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.
2. రాష్ట్రంలో 70 వేల కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులతో డేటా సెంటర్ ఏర్పాటు చేశామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.
3. అర్హులైన పేదలను పారదర్శకంగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాసన మండలిలో తెలిపారు.
4. రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నారు.

---------------------------

**BHATTI**

శాసనమండలి సమావేశాల్లో ఉద్యోగుల సంక్షేమంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఉద్యోగ సంఘాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండానే ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించిందని స్పష్టం చేశారు. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12.91 లక్షల మందికి ఈ ప్రయోజనం చేకూరుతోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఈ బీమా వర్తిస్తుందని వివరించారు. అలాగే, ఉద్యోగుల హెల్త్ కార్డుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఒక ట్రస్టును ఏర్పాటు చేశామని, అందులో ఉద్యోగ సంఘాల నాయకులను

ట్రస్టీలుగా నియమించినట్లు చెప్పారు. ప్రస్తుతం హెల్త్ కార్డుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

**HYD –PTC**

------------------------------

**ఉద్యోగాలు-దుద్దిళ్ల**

రాష్ట్రంలో లక్ష నూతన ఉద్యోగాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సరికొత్త జీసీసీ విధానాన్ని తీసుకువచ్చిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలియజేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 70 వేల కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులతో డేటా సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. తద్వారా 7 వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 10 వేల మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు అందించనున్నామని వెల్లడించారు. గత రెండేళ్లలో సులభతర వాణిజ్య విధానాలు, డిజిటల్ టెక్నాలజీ, ఐటీ మౌలిక వసతులకు ప్రాధాన్యమిస్తూ.. 75 శాతం గ్లోబల్ క్యాపబిటి సెంటర్లను తమ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.

**బైట్ – శ్రీధర్ బాబు**

**ఎంఎస్ఎం**

--------------------------

**నిజామాబాద్-దుద్దిళ్ల**

నిజామాబాద్ ఐటీ హబ్ లో కాగ్నిజెంట్, క్యాప్ జెమిని, విప్రో, మైక్రోసాఫ్ట్, టెక్ మహీంద్రా, తదితర ప్రముఖ కంపెనీలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాసనసభలో తెలియజేశారు.

**పీఎస్**

-----------------------------

**ఐటీ టవర్స్ – దుద్దిళ్ల**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన ఐటీ హబ్‌లు, టవర్లపై అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాసనసభలో తెలియజేశారు. పారిశ్రామిక భాగస్వామ్యం లేకుండానే వాటిని నిర్మించడం వల్ల చాలా చోట్ల నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని తిరిగి వినియోగంలోకి తెచ్చేలా చొరవ తీసుకుంటున్నామని తెలిపారు.

**పీఎస్**

------------------------------

**పొంగులేటి**

అర్హులైన పేదలను పారదర్శకంగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తొలి ఏడాదిలో 4.5 లక్షలు, రెండో ఏడాది 2.5 లక్షల ఇళ్లు మంజూరు చేశామన్నారు. హైదరాబాద్‌లోని అన్ని నియోజకవర్గాల్లో లక్ష ఇళ్లు ఇచ్చామని, లాటరీ విధానంలో పూర్తి పారదర్శకతతో కేటాయింపులు జరుపుతున్నామని వెల్లడించారు.

**పీటీసీ, హైదరాబాద్**

---------------------------------

**MLC MAHESH KUMAR GOUD**

దేశ చరిత్రలోనే ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను కాంగ్రెస్ నెరవేరుస్తోందని శాసనమండలిలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో దాదాపు 2 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం చేపట్టడం శుభపరిణామమని కొనియాడారు. నిజామాబాద్‌లో పైలట్ ప్రాజెక్ట్ గా ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన 720 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు.

**HYD -PTC**

----------------------------------

**NHRC**

రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో శాసనసభ్యుల ప్రాథమిక హక్కులను కాలరాసేలా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించారని ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యులు ఫిర్యాదు చేశారు. మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన దాడిపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి కమిషన్‌ను కోరారు.

**పీటీసీ, హైదరాబాద్**

---------------------------------

**అటవీ అమర వీరుల దినోత్సవం**

ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ కోసం వారు చేసిన త్యాగాలను సర్మించుకుంటూ నివాళులు అర్పిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. అడవులు, వన్యప్రాణులను కాపాడటానికి అటవీ అమరవీరుల అందించిన సేవలు, చేసిన త్యాగాలు చిరస్మరణీయని కొనియాడారు. ప్రతీ ఏటా సెప్టెంబర్ 11న అటవీ అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తారు. తెలంగాణలో 1984 నుంచి వివిద క్యాడర్లకు చెందిన 23 మంది అటవీ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయారు. అటవీ రక్షణ వన్యప్రాణుల రక్షణ, అటవీ నేరాల నివారణలో అత్యుత్తమ సేవలను అందించిన వారికి తెలంగాణ రాష్ట్ర వన సంరక్షణ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ ను అందిస్తారు.

**పీఎస్**

------------------------------------

**అటవీ అమర వీరులు – జిల్లాలు**

అటవీ సంరక్షణలో విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన అటవీ అమరవీరుల సేవలను స్మరించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు.

**బైట్: కలెక్టర్ అంకిత్**

ఆసిఫాబాద్ జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అడవుల సంరక్షణకు ప్రాణ త్యాగం చేసిన అమరవీరులు అందరికీ ఆదర్శమని జిల్లా అటవీ శాఖ అధికారిణి బాలమణి అన్నారు. అందరూ బాధ్యతగా అటవీ సంరక్షణలో పాలుపంచుకోవాలని ములుగు అటవీశాఖ రేంజ్ అధికారి ఎల్లయ్య అన్నారు.

**బైట్: ములుగు అటవీ రేంజ్ అధికారి ఎల్లయ్య**

**ఆసిఫాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం**

--------------------------------

**22 ఏ భూములు**

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు తారకరామారావు, , మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. కేసీఆర్ హయాంలో కరెంటు, నీటి సమస్యలు తీరి భూముల విలువలు భారీగా పెరిగాయని, కానీ నేడు రాష్ట్రంలో 'ల్యాండ్ చోరీ' నడుస్తోందని విమర్శించారు.

**HYD -PTC**

------------------------------

**వాతావరణం**

ఈ రోజు నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాల్లో గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు, ఉరుములతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

**పీఎస్**

-------------------------------------

**జనగామ – పశు సంవర్ధకం**

జనగామ జిల్లాలో పశుసంవర్ధక శాఖ కార్యక్రమాల అమలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్, భారత్ పశుధన్ పోర్టల్, తదితర కార్యక్రమాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.మరో కార్యక్రమంలో HIV నియంత్రణ, నివారణ కార్యక్రమంలో 95-95-95 జాతీయ లక్ష్యాలను పూర్తి చేసి జనగామకు 'సురక్షిత్ జిల్లా' గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

**పీటీసీ - జనగామ**

----------------------------------

తనిఖీలు

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న పలు హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లలో ఆహార పరిరక్షణ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నాణ్యత లేని ఆహారాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి పర్యవేక్షణలోఈ తనిఖీలు జరిగాయి.

**పీటీసీ - నల్లగొండ**

----------------------------

**వీబీజీ రాంజీ**

నల్లగొండ జిల్లాలో వీబీజీ రాంజీ పథకం కింద చేపట్టే పనులు ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు, గ్రామాల అభివృద్ధికి తోడ్పడేలా ఉండాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. వీబీజీ రాంజీ పనులపై ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్దేశించుకున్న సమగ్ర గ్రామ పంచాయతీ ప్రణాళికను గ్రామసభలో చర్చించి గ్రామానికి అవసరం ఉన్న పనులను చేర్చుకోవాలని సూచించారు.

**పీటీసీ - నల్లగొండ**

------------------------------